RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 292 ఆదివారం 06 జూలై 2025 పేజీలు : 10 వెల రూ. 1.00 epaper.manasakshi.in

## చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి






## కోటి మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా
- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి

వివరాలు 2లో





## ఎన్‌డిఏకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏదేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్రమంత్రి పీయూష్




# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు



- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మన సాక్షి
చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక



## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చ్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ ప్రతిసవాల్

భారీ వర్షాలువరదలతో

## హిమాచల్ అతలాకుతలం

- వరదలతో కొట్టుకుపోయిన రోడ్లు, భవనాలు, వంతెనలు
- ఇప్పటికే 72 మంది మృతి చెందారని వెల్లడి
- 700 కోట్లకు పైగానష్టం వాటిల్లిందన్న సిఎం సుఖ్వీందర్


2లో

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

- ఏ అంశమైనా చర్చకు మేం సిద్ధం
- బనకచర్ల కావచ్చు..మరేదైనా కావచ్చు
- ప్రెస్‌క్లబ్ కాదు..అసెంబ్లీలో సరైన వేదిక
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందన


మిగతా 2లో

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

మిగతా 2లో

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



హైదరాబాద్,మన సాక్షి
భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్‌రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమాలతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు

## భారీ వర్షాలు వరదలతో
# హిమాచల్ అతలాకుతలం



సిమ్లా,జూలై5(: హిమాచల్ ప్రదేశ్‌లో రుతుపవనాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వీటి ప్రభావంతో కురుస్తున్న కుండపోత వర్షాలతో హిమాచల్ ప్రాంతంలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగి పడుతున్నారు. ఇప్పటివరకూ 72 మంది మృతి చెందారు. 40 మంది గల్లంతయ్యారు. ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా 500కి పైగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో వరద సహాయక చర్యలు ముమ్మరం కొనసాగుతున్నాయి. 7 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని అంచనా నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.
ఈ ఏడాది భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ఆకస్మిక వరదలు, భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుండి కనీసం 72 మంది ప్రాణాలు కోల్పోయారని, 40 మంది గల్లంతయ్యారని, 100 మందికి పైగా గాయపడ్డారని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు నివేదించారు. రాష్ట్రంలో 14 ప్రాంతాల్లో భారీ వర్షాలు సంభవించాయని, మౌలిక సదుపాయాలను తీవ్రంగా దెబ్బతీశాయని ముఖ్యమంత్రి సుఖు చెప్పారు.

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం



న్యూఢిల్లీ,జూలై5 ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టించుకోక పోవడం వల్ల బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు.

## కోటింది మహిళలను
# కోటీశ్వరులను చేస్తాం

హైదరాబాద్,జూలై5అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ.1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. ఈనెల 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

# వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే




హైదరాబాద్,జూలై5(ఆర్ఎన్ఎ): వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గ లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తు న్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉం టాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి

హైదరాబాద్,జూలై5 ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనా అధికారి ఉంటారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ పరిపాలనా అధికారుల నియామకాన్ని చేపట్టినట్లు- పేర్కొన్నారు. వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసినవారికి జీపీవోలుగా అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పరీక్ష ద్వారా 3,454 మంది అర్హత సాధించారని వెల్లడించారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు వీఆర్వో, వీఆర్ఏలకు మరో



అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్ష త్వరలోనే నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజి (తరువాయి)

హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినంది స్తున్నా.. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు



తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవప ారించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు



ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు.

## అసెంబ్లీలోనే చర్చిద్దాం రండి

హైదరాబాద్,జూలై5 ఏ అంశమైనా చర్చకు అసెంబ్లీ దేవాలయం లాంటిదని, అక్కడే అన్ని విషయాలు చర్చించడానికి ప్రబుత్వం సిద్దంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బనకచర్ల , రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలని అన్నారు. ఎక్కడో ప్రెస్‌క్లబ్‌లో ఇలాంటి చర్చలు సహేతుకం కాదన్నారు. అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్‌లో చర్చ చేద్దాం అంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రెస్ క్లబ్‌లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్‌లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్‌తో లేఖ రాయించండని సూచించారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు. ఇవన్నీ మరచి సవాళ్లు చేస్తే ప్రజలు నమ్మరని అన్నారు.

# కైదమ్మకుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాం..!

## – ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి: కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణతో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీ జ్పెట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్ , రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యుజిడి పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మల్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని , పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డైయీ నళిని , ఏఈ పావని, రెవెన్యూ అధికారులు సర్వేయర్ జగదీష్ , జలమండలి మేనేజర్ శ్రీహరి సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## – స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్




నారాయణపేట టౌన్, జులై 05, మన సాక్షి : నారాయణపేట జిల్లాలో మాదకద్ర వ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవ ర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపుకలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించా లన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల న్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవలే నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి అదనపు కలెక్టర్ కు తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్ర వ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యా యని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసా య శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సి సెక్షన్ అధికారి నిలు పాల్గొన్నారు. అనంతరం వీసీ హాల్ లో డీ ఎల్ ఎస్ ఏ సమావేశం నిర్వహి ంచగా అదనపు కలెక్టర్ కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తహసీల్దార్లు పాటించాల్సిన నిబంధనల గురించి తెలిపారు.

# పద్ధతి మార్చుకోకపోతే ప్రతిఫలం తప్పద్దు



చర్ల,జులై 05,మన సాక్షి: చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల మీద బహుజన సమాజ్ పార్టీ చర్ల నాయకత్వం కొంతకాలంగా లేవనెత్తుతున్న విషయం విధితమే అన్నారు. అనంతరం చర్ల మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మండల తహశీల్దార్ హెచ్చరిక బోర్డు పెట్టడంతో చర్ల సీపీఎం పార్టీ భౌతిక దాడులకు పాల్పడటం గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు కొండా చరణ్, సామల ప్రవీణ్,చెన్నం మోహన్, గోగికర్ రామ లక్ష్మణ్, గుర్రాల విజయ్, పంబి కుమారి, సుశీల, లక్ష్మి ,త్రిమూర్తులు, కొండ కౌశిక్, ములకల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



భీంగల్, జూలై 05,మన సాక్షి: ఇటీవల నిజామాబాద్ ఎస్బిఐ కార్యాలయం నుండి భీంగల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.సందీప్ ను భీంగల్ మండల్ బీఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షుడు డిష్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంతం నడిపి గంగాధర్ గౌడ్, ఆధ్వర్యంలో శనివారం ఎస్సై కే.సందీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాల స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మండల అధ్యక్షుడు డిష్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంతం నడిపి గంగాధర్ గౌడ్ నాయకులతో ఎస్సైకే.సందీప్ మాట్లాడుతూ. మీ గ్రామం పాటు చుట్టుపక్కల గ్రామాలలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా మీ వంతు సహకారాన్ని పోలీసుల కు అందించాలని ఎస్సై నాయకులకు కోరడం జరిగింది.ఎస్సైని సన్మానించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు విల్సన్,రవి, గణేష్ తదితరులు ఉన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం




శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి:చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేరి స్టేడియంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బ మల్లేశం గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సీనియర్ నాయకులు గజ్జల యోగ నంద్ , టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త , కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. దేశంలోనే తలసేమియా చిన్నారుల కోసం అత్యధిక యూనిట్లను సేకరించిన సంస్థగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఆవిర్భవించడం జరిగిందని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవీఎఫ్ నిరంతరాయంగా రక్తదాన శిబిరాలను డాక్టర్ బాలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా,పబ్బ మల్లేష్ గుప్త, గంప సత్యనారాయణ గుప్త, దారం లక్ష్మయ్య ,చిన్నం సత్య నారాయణ, కట్ట రవి గుప్తా, కంచర్ల వెంకటేష్ , ఉట్కూరి శ్రీనివాస్ ,గౌరీ శంకర్ గుప్త, ముత్యాల శ్రీనివాస్ , పబ్బ శ్రీనివాస్. సంపత్ ,మురళి జయకృష్ణ గుప్త, ఐత భాస్కర్, గుప్త, కోటేశ్వర రావు, పచ్చిపులుసు శ్రీనివాస్ గుప్త, పృథ్వీ మల్లికార్జున్ గుప్త,కే వి గుప్త, నటరాజు గుప్త, సాయి బాబా , మారం వెంకట్ . ప్రభాకర్ గుప్త , జయకిశోర్ గుప్త, ఏంఎస్ శ్రీధర్ గుప్త ,రాచూర. కృష్ణ ,.వినీత్ గుప్త గాయత్రి , లలిత , హెల్త్ క్యాంప్ కి హకరించిన డా,క్టర్స్ బాండారి హాస్పిటల్స్ డా. శుశ్రుత డా. పీస్ రాహుల్ .డా.ఎన్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో రాణించాలి



ఆమనగల్లు, జులై 05,మన సాక్షి: చట్టసభల్లో బలమైన చర్చలు జరగాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్ ఆకాంక్షించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అబ్దుల్ అలీమ్ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అలీమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పాతతరం అంతరించిపోయిందనీ మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ దేవరశెట్టి మహేష్,శేఖర్ గౌడ్, శ్రీను,కుమార్ గౌడ్,సురేష్ నాయక్, అంజాత్,లు ఉన్నారు.

# 108 అంబులెన్స్ లో నార్మల్ డెలివరీ..!

## తల్లి శిశువు ఇద్దరు సురక్షితం



భీంగల్,జులై 05,మన సాక్షి: సిరికొండ శిరీష వయస్సు 32 సంవత్సరాలు గ్రామము రహత్ నగర్ మండలం భీంగల్ శిరీష పురిటి నొప్పులతో బాధపడు తూ సహాయ అర్థం 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడం జరిగింది 108 సిబ్బంది వ చ్చి టా వ చ్చి టి న గ్రామానికి చేరుకొని శిరీషను పరిశీలించి పీహెచ్సీ భీంగల్ కు తీసుకురావడం జరిగింది తదనంతరం పీహెచ్సీ సిబ్బంది శిరీషను పరిశీలించి మెరువైన చికిత్స గురించి 108 అంబులెన్స్ లో ఆర్మూర్ ప్రభుత్వ హాస్పిటల్ పంపగా శిరీషను ఆంబులెన్స్ లో తీసుకొని ఆర్మూర్ ఏరియా హాస్పి టల్కు తరలిస్తుండగా మార్గమధ్యలో ఆంబులెన్స్ లో అధికపురిటి నొప్పులతో బాధపడుతున్న శిరీషను గమనించిన అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి అంబాదాస్ మరియు పైలెట్ రాజన్న వాహనాన్ని పక్కకు నిలుపుకొని అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేయడం జరిగినది ఆరోగ్యవంత ఆరోగ్యవంతమైన ఆడ శిశువు జన్మించినది తల్లి శిశువు ఇద్దరు సురక్షితంగా ఉన్నారు . వీరి ఇరువురిని మెరుగైన చికిత్స గురించి ఆర్మూర్ ఏరియా హాస్పిటల్కు సురక్షితంగా తరలించి అడ్మిట్ చేయడం జరిగింది శిరీష్తో పాటు ఉన్న వారి బంధువులు వారి భర్త 108 అంబులెన్స్ పనితీరును చాలా గొప్పగా ప్రశంసించారు..

# అంగరంగ వైభావంగా జగన్నాథ్ రథ యాత్ర



భీంగల్, జులై 05,మన సాక్షి: భీంగల్ పట్టణంలో శనివారం రోజున నిజామాబాద్ ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో జగన్నాథ్ రథయాత్ర అంగరంగ వైభావంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథన్ని ప్రత్యేకంగా పూలతో, ఆకులతో అలంకరించి ప్రభు శ్రీకృష్ణ విగ్రహాలను రథం లొ తాత్కాలిక ప్రతిష్టించారు.అనంతరం హరే రామ హరే రామ:హరే కృష్ణ నామన్ని జపిస్తూ భక్తులు రథం వెంట నడిచారు. హరే కృష్ణ నామ స్మరణతోపట్టణ పురావిధులన్నీ మారుమ్రోగాయి. ముఖ్యా%శీ%గా మహిళ భక్తుల నాట్యం అందరిని అలరించింది. సాయంత్రము 4 గంటలకు ప్రారంభమైన ఈ రథయాత్ర బడా భీంగల్ చౌరస్తా హనుమాన్ మందిరం నుండి ప్రారంభమై బస్ స్టాండ్ నుండి అంగడి బజార్, నందిగల్లీ, మీదుగా ముచ్కూర్ చౌరస్తా నుండి జెబియన్ గార్డెన్ వద్ద రథయాత్ర ముగిసింది. అనంతరజె బి యన్ గార్డెన్ లొ. ,ప్రముఖుల ప్రవచనాలు, కీర్తనలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలొ సిద్దబాలరాం ప్రభు, గంగసాగర్ ప్రభు, మారుతీ ప్రభు, పరమేశ చైతన్య దాస్ ప్రభు, ఘన శ్యాం ప్రభు, సంఖపని ప్రభు, సచిన్ ప్రభు, సనాతన ప్రభు, శివకుమార్ ప్రభు, లష్మినారాయణ ప్రభు, శ్రీనివాస్ ప్రభు బీజేపీ అధ్యక్షులు అరె రవీందర్, యోగేశ్వరనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అనంత్రావు, మహేష్, తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు..

# 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



నాచారం,జులై 05,మన సాక్షి: కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2025 జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా నాచారం చౌరస్తాలో నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి పి.గణేష్ అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో ముఖ్య వక్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గంపై విరుచుకుపడుతోంది.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమ, ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రావు,బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య,మేడ్చల్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఐఎన్టియు సి దస్తగిరి, మల్లారెడ్డి, శాంతం రమేష్, టియూ సిఐ సూర్యం,ప్రవీణ, సతీష్, మధు,బివి సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్, బాలరాజ్, రమేష్, కవిత, లక్ష్మి, భాస్కర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి :జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షనే మాకు ముఖ్య లక్ష్యం అని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాల్సిన అవసరం ఉందని వాహనదారులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు.కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ లో వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ సూచనలు ప్రతి ఒక్కరు పాటించడం ద్వారా మన జీవితాలను ఇతరుల ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని తెలిపారు. యువకులు డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి అలవాటు వల్ల అవి వ్యసనంగా మారే అవకాశం ఉంటుందని, కావున వాటిని ఆదిలోనే తుంచి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు నారాయణపేట పోలీసులు సంతోష్, సురేష్, సుధాకర్, తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా వన మహోత్సవం




నాచారం,జులై 05,మన సాక్షి:వన మహోత్సవ కార్యక్రమాన్ని నాచారంలోని దక్కన్ స్ప్రింగ్ గ్లోబల్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు ఆకుపచ్చని వేషధారణ లో గ్రీన్ డే వాతావరణం నంతరించుకుంది. పాఠశాల ప్రాంగణంలో పాఠశాల చైర్మెన్ నవనీత రావు, ఎండీ నవీన్ కుమార్ లు మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం వుందన్నారు. మొక్కలను నాటి మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని అన్నారు. ఆరోగ్యం బాగా వుండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత వుందన్నారు, ప్రతి ఒక్కరూ కూడా తమ ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ మాట్లాడుతూ కాలుష్యాన్ని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి సంరక్షణ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నృత్య,గాన, నాటకాలతో పర్యావరణ పరిరక్షణా సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కోర్ హెడ్ ఆపరేషన్స్ కిషోర్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**



నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి :అనారోగ్యంతో చికిత్సలు పొందిన బాధితులు 5 గురికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పంపిణీ చేశారు. దేవేంద్రమ్మ కు 60 వెలు, మల్లేష్ కు 37వేల5 వందలు, శివలీలకు 18 వెలు, జామున రాణికి 12 వెలు, సంతోషమ్మ కు 10 వేల 5వందల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందినందున వారికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,పాలమూరు ఎంపి డి కే. అరుణ సహకారంతో మంజూరు అయ్యాయని తెలిపారు.పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన వారికి కి కృతజ్ఞ తలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, శ్రీనివాస్,మహదేవ్, కుమారస్వామి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి: ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఆసరా చేసుకొని మొహరం పండుగ సందర్భంగా కొన్నీ మసీదుల దగ్గర షర్నాకోల తీసుకొని మహిళలపై హింసకు పాల్పడడం, వారిని చితక బాదడం తప్పించుకోని పోయే ప్రయత్నం చేసిన పట్టుకొని విపరీతంగా కొట్టడం సంఘటనలు నారాయణపేట జిల్లాలో జరుగుతున్నాయని, మహిళాలను హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళాలపై హింసను ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఇటీవల మద్దూరు మండల కేంద్రంలోని ఓ మసీదు దగ్గర అలై గుంత దగ్గర మహిళను విపరీతంగా కొట్టడం ఆమె దెబ్బలకు తాళలేక తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన వదలకుండా మహిలను కొట్టే వీడియో సామాజిక మాధ్యమంలో చెక్కరులు కొడుతున్న వీడియో చూస్తుంటే ఎంతో బాధ అనిపిస్తుంది అన్నారు. జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 9న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె పోస్టర్ విడుదల




తొర్రూరు, జూలై 05, మన సాక్షి :దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన నూతన లేబర్ కోడ్స్ కార్మిక వర్గాని కి తీవ్ర నష్టం కలిగిస్తాయని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసీఐ) ఏరియా అధ్యక్షుడు శ్రీరామ్ పుల్లయ్య అన్నారు. జూలై 9న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్లు శనివారం తొర్రూరు టీచర్స్ కాలనీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టియుసీఐ ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్వపల్లి వెంకన్న మాట్లాడుతూ,జీవించే హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచే ప్రయత్నం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, వెంకన్న, బాలకృష్ణ, రాములు, మహేష్, బాలు, బాలాజీ, వెంకన్న, సురేందర్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# ఆయిల్ ఫామ్ లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు చేపట్టాలి

**– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి :నారాయణపేట జిల్లా కు 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ సాగు కోసం నిర్దేశించిన 3500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమన్వయంతో రైతులను గుర్తించి లక్ష్యసాధనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగు పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన 3500 ఎకరాల కు ఇప్పటి వరకు 54 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలను నాటడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ తోటల సాగుపై రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను గుర్తించడంతోపాటు వారికి ఆయిల్ ఫామ్ తోటల సాగుతో వచ్చే లాభాల గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఒక్కో మండల వ్యవసాయ అధికారికి 50 ఎకరాల టార్గెట్ ను కలెక్టర్ నిర్దేశించారు. ఉద్యాన శాఖ పథకం అనుసంధానంతో మొక్కల సరఫరా, మొదటి 4 సంవత్సరాల అంతర పంటలకు, రసాయన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె చెప్పారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డీ డీ కట్టించి జిల్లాకు కేటాయించిన ఆయిల్ ఫామ్ తోటల సాగు లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు రామలక్ష్మి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ నుండి ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జిల్లా ఉద్యానవన మరియు పట్టు పురుగుల పెంపకం అధికారి సాయి బాబా,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,వ్యవసాయ శాఖ డీ డీ రాజరత్నం,అన్ని మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, విస్తరణ అధికారులు, ఆయిల్‌ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోకానికి చాటిన మహా గురువు జగన్నాథుడు..!



శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి:
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్లలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి , ఇంఛార్జి రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ముఖ్య అతిథిలుగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు.కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది అన్నిఅన్నారు..ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు.ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు అన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు , భక్తులు, మహిళలు, చిన్నారులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్షియల్ కళాశాల తనిఖీ..!

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



కొల్చారం, జులై 05, మన సాక్షి: ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు కళాశాలను తనిఖీ చేశారు . తరగతి గదులు, హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు.నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

# ప్రతి ఎకరాకు నీళ్లు అందించటమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం



కల్లూరు,జులై 05,మన సాక్షి: మండల పరిధిలో ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు శనివారం నాడు సుడిగాలి పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా లింగాల గ్రామంలో దేవరపల్లి మంగపతి ఇటీవల కాలంలో మోకాళ్ళ శాస్త్ర చికిత్స చేయించుకోవడంతో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎకరానికి నీళ్లు అందించి రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. ఈ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని, రైతంగానికి సాగు నీరు అందించే దిశగా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులను సకాలంలో ఆదుకునే విధంగా సీఎం తొమ్మిది రోజులలో రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. రైతులెక్కడ పైసలకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం రైతాంగానికి సహాయం చేస్తుందని, సన్న ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి మాట నిలబెట్టు కుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా రిపేర్ పనులు రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది లేకుండా ఎక్కడైతే రిపేర్లు ఉన్నాయో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ ధనం ఎక్కడ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టెలిఫోన్ కమ్యూనికేషన్ డైరెక్టర్ యాసా వెంకటేశ్వరావు, మట్టూరి జనార్దన్, కాటేపల్లి కిరణ్ కుమార్, తాళ్ల వెంకటేశ్వరావు, యాస శ్రీకాంత్, చందు నాయక్,పలువురు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జగిత్యాల,జులై 05,మన సాక్షి: జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎల్.రమణ సూచన మేరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార మంగళవారం 9 గంటల నుండి 1 గంట వరకు శుభమస్తు ఫంక్షన్ హాల్ " టౌన్ హాల్" లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం నాయకులు హెల్త్ కేర్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పోస్టర్ ను ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలు ఎండమావేనా..!



జగిత్యాల, జులై 05, మన సాక్షి: రాష్ట్రం లోని ప్రైవేట్ పాఠశాల ల్లో విద్యా హక్కు చట ్టం అమలు చేయ డం ఎం డమావి గా మారిం దని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెం ట్ రాచమల్ల రాజు అన్నారు. శు క్రవారం కరీంనగర్ లోని బీసీ కార్యాలయంలో యువజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ అధ్యక్షతన బీసి యువజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రాచమల్ల రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, వాయిల రాజ్ కుమార్, చింటూ, కుసుంబ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్ జూలై 05, మన సాక్షి : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. వార్డు నెం. 18 లో 42.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శివ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు. వార్డు నెం. 9 లో 100.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పార్క్-1 ని సందర్శించారు.వార్డు నెం. 7 లో 75.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బాక్స్ కల్వర్ట్ ప్రారంభోత్సవం, వార్డు నెం. 4 లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఉదయం శంకుస్థాపన, వార్డు నెం. 6 లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సెంట్రల్ మీడియన్‌కు శంకుస్థాపన, వార్డు నెం. 17 లో 60.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన తిరుమల హిల్స్ పార్క్ ప్రారంభోత్సవం,వార్డు నెం. 14 లో 125.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన శివాజీ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం,వార్డు నెం. 13 లో 275.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....మొత్తం 777.00 లక్షల రూపాయల విలువైన ఈ అభివృద్ధి పనులతో మణికొండ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,అధికారులు ఉన్నారు.

## బీసీ భవన్ కి స్థలాన్ని కేటాయించాలి



కల్లూరు,జులై 05,మన సాక్షి: పట్టణ కేంద్రంగా బీసీ భవనానికి స్థలాన్ని కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బయ్యారపు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అఖిలపక్ష కుల నాయకులతో కలిసి శనివారం నాడు స్థానిక కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడికి ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం తహసీల్దార్ సాంబశివుడి తో పాటుగా ఆర్డిఓ రాజేందర్ లకు శాలువాలతో సత్కరించి మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో భాగం ప్రభాకర్ చౌదరి,అంకిరెడ్డి సతయ్యనారాయణరెడ్డి,బాలశౌ రి,మైనారిటీ ల నుంచి బాజీ ,గౌస్, బీసీ సంక్షేమ సంఘం కల్లూరు మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ ,ఆళ్ళకుంట నరసింహారావు, ఏనుముల రాము, రాజబోయిన శ్రీను, మట్టా రామకృష్ణ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకుకు కేసిఆర్ పేరు నామకరణ



టేక్మాల్,జులై 05,మన సాక్షి:
బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై ఉన్న అభిమానంతో తనకు పుట్టిన కొడుకుకు కెసిఆర్ పేరును ననకరణం చేసిన అబిమని చిరంజీవి వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామానికి చెందిన జక్కుల చిరంజీవి చిత్ర దంపతులకు 5గురు సంతానం ముగ్గురు ఆడ పిల్లలు ఇద్దరు కొడుకులు అయితే ఐదవ సంతానంలో కొడుకుకు పుడితే తెలంగాణ మాజీ సీఎం కెసిఆర్ పేరు పెట్టుకోవాలని అనుకున్నాడు అనుకున్న విదంగానే మే నెల 21తేదీన కొడుకు పుట్టాడు దింతో నామకరణ రోజున అనుకున్న విదంగా కొడుకుకు జక్కుల కెసిఆర్ పేరు పెట్టి కెసిఆర్ పై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నాడు శనివారం చిరంజీవి జక్కుల కెసిఆర్ అనే పేరుతో బర్త్ సర్టిఫికెట్ తీసుకొని తన ఆనందాన్ని మీడియాతో పంచుకున్నాడు అతని వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జక్కుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## వ్యాధులు నివారణ చర్యలపై అవగాహన



శేరిలింగంపల్లి,జులై,మన సాక్షి: వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన అవగాహన కరపత్రాన్ని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల లహరి ఎస్టేట్ నందు విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ రవీంద్ర కుమార్,హెల్త్ సెంటర్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ లు విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి తదనంతరం మాట్లాడుతూ మనకున్న ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం వంటి మూడు కాలాలలో వర్షాకాలంలో వ్యాధులు (సీజనల్ డిసీజెస్) ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అతిసారం, డెంగ్యూ, మలేరియా, మెదడువాపు వ్యాధి మరియు కోవిడ్25 వేరియంట్ లాంటి వ్యాధులు విజృంభిస్తాయి.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్, సభ్యులు రావు, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, వాణి సాంబశివరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారికి మొక్కజొన్న కంకులతో అద్భుతాలంకరణ..!



మల్కాజిగిరి,జులై 05, మన సాక్షి: శ్రీవారికి మొక్కజొన్న కంకులతో అద్భుతాలంకర ణ. ఆనంద్ బాగ్ చౌరస్తాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని అలంకారాలకు నిలయంగా భక్తులచే పిలువబడుతున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం. నేటి శనివారం ఆలయంలోని మూలవిరాట్ శ్రీవారికి 500 మొక్కజొన్న కంకులతో అనన్యమైన అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ కూడా ఇలా నిత్యాలంకృతుడైన స్వామివారి ఆలయాలు చూడలేదని, ఈ ఆలయంలో నిత్యం వచ్చి స్వామివారిని దర్శించుకున్న కూడా ఏదో ఒక అద్భుత అలంకరణలో దర్శన భాగ్యాన్ని అనుగ్రహిస్తున్నారు. ఇలాంటి అలంకరణ సేవ చేస్తున్న ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని భక్తులు తెలిపారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం



శివంపేట,జులై 05,మన సాక్షి: మెదక్ జిల్లా శివంపేట మండలంలోని మండల సహకార సంఘం కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సహకార సంఘం కార్యాలయం వద్ద చెట్లను నాటిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి. మండల సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. సహకార సంఘం కార్యాలయానికి రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు సూచించారు సహకార సంఘం కార్యాలయం లో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి.. సీఈఓ మధు. ఎస్సై మధుకర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా రవి నాయక్.. కమల పోసింగ్. నాయకులు రైతులు తదితరులు ఉన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ



నాచారం,జులై 05,మన సాక్షి: విద్యార్థి దశ నుండే సామాజిక అంశాలపై పోరాటాలను చేసి ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగ్జీవన్ రామ్ చరిత్ర దళితులకు స్ఫూర్తి అని మంద కృష్ణ మాదిగ అన్నారు. హబ్సిగూడ లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా మందకృష్ణ మాదిగ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా ప్రజా ప్రతినిధిగా సుదీర్ఘ కాలం విశిష్ట సేవలు అందించారన్నారు. పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించారని గుర్తు చేస్తూ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందుముళ్ళ పరమేశ్వర్ రెడ్డి, సిహెచ్ లక్ష్మీనారాయణ, కంచే మనోహర్, వి యాదగిరి, కైలాస్ పతి గౌడ్,చింతల బాబురావు, రామేశ్వరం, ధర్మరాజు, చింతల కృష్ణ, సుద్దాల నాని, నాగులపల్లి కేశవ్, మధు, సందీప్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డిపో అభివృద్ధికి డ్రైవర్లు సహకరించాలి



తొర్రూరు,జూలై 05, మన సాక్షి: వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ అధిక మైలేజీ (కెఎంపిఎల్) సాధించి డిపో అభివృద్ధికి ప్రతి డ్రైవర్ సహకరించాలని, తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి కోరారు. శనివారం డిపో ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అత్యధిక కెఎంపిఎల్ సాధించిన డ్రైవర్లకు ఆమె ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ, డ్రైవర్ డి. రాంచంద్ అత్యధిక కెఎంపిఎల్ సాధించి మొదటి స్థానంలో, డ్రైవర్ వి. నర్సయ్య రెండవ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. డ్రైవర్ల కృషితోనే డిపో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సేవల పరంగా ఉత్తమ ప్రదర్శన కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్, ఎంసీ గోపాల్ రెడ్డి, ఇతర డిపో ఉద్యోగులు పాల్గొన్నారు...

## ఇంటర్నేషనల్ హుమాండ్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక



శివంపేట,జూలై 05,మ న సాక్షి: శివంపేట మం డలంలోని దొంతి గ్రామా నికి చెందిన ఎల్ఐసి చిగులపల్లి శ్రీనివాస్ గుప్తాను తెలంగాణ ఇం టర్నేషనల్ హుమాన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్గనైజి ంగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో జరిగిన ఇంటర్నేషనల్ మైన్ రైట్స్ ఫెడరేషన్ జరిగిన సమావేశంలో దొంతి గ్రామానికి చెందిన ఎన్నుకున్నారు. అదే గ్రామానికి చెందిన బొడ్డు సుధాకర్ను నర్సాపూర్ తాలూకా అధ్యక్షులు లోగా వారిని శాల్వలతో ఘనంగా సన్మానించి అభినందించారు.. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయాలని నేషనల్ ప్రెసిడెంట్ హుమైన్ రైట్స్ ఫెడరేషన్ కొంగూరి అనిల్ కుమార్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్. పుచ్చలపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్..!



జగిత్యాల, జులై 05,మన సాక్షి:
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో ఈవీఎం గోడౌన్ కేంద్రంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ చేయనున్నారు. ఈవీఎం గోడౌన్ కేంద్రంను నేడు సందర్శించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంటఅడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరింటెండెంట్, జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మొహరం వేడుకలు



రామసముద్రం జులై 05, మన సాక్షి:అన్నమయ్య జిల్లా మండలంలో తొమ్మిదవ రోజు శనివారం మొహరం వేడుకలు వైభవంగా నిర్వహించారు. హస్సేన్,హుస్సేన్ బాబాయ్యలను చక్కగా అలంకరణ చేసి గంధపు పీర్ల కు ప్రత్యేక సదివింపులు చేసి హిందూ ముస్లిం సోదరులు అగ్ని గుండంకు ప్రత్యేక సదివింపులు చేసి అగ్నిగుండంను వెలిగించిన మతగురువు. ఆయన మాట్లాడుతూ మాబూసాబ్ ఉదయం 4:30గంటలకు అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని తెలిపారు. మొహరం వేడుకలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా మత సామారస్యంగా కుల మతాల అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. హిందూ, ముస్లిం సోదరీ సోదరలు వాయిధ్యాలు నడుము పానకం కుండలు మోసి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు ఆటల పాటలతో హెూరేంత్తించారు. విచిత్ర వేశాదారణలతో పీర్ల చావిడి దగ్గర ఆడారు. ఈ వేడుకలు తిలకించడానికి మండలంలోని భక్తులు, ఇతర జిల్లాల నుండి కాక ఇతర రాష్ట్రల నుండి వచ్చి భక్తులు పీర్లకు బాబాయ్యలకు చెక్కెర, బెల్లం,బొరుగులు సదివింపులు చేసి మొక్కులు చెల్లించుకుని వేడుకలు తిలకించారు.మొహరం తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు గ్రామస్తులు అన్నదానం నిర్వహించారు.

# ప్రణాళిక బద్ధంగా చదువుకుంటే లక్ష్యం సాధించవచ్చు..!



సూర్యాపేట,జులై 05,మన సాక్షి:
విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలనీ ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీలత అన్నారు . శనివారం జిల్లా కేంద్రంలోని ఫైర్ స్టేషన్ పక్కన గల సాంఘిక గురుకులంలో విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు వాటిని సాధించడం వలన అంశంపై ఆమె మాట్లాడాలి. అబ్దుల్ కలాం ని ఆదర్శంగా తీసుకోవాలని శీతల్ దేవి లాంటి వారి చరిత్రను ఆదర్శంగా తీసుకొని నేటి యువత అన్ని రంగాలు ముందుకు రావాలని సూచించారు. శారీరాక వైకల్యాన్ని అధిగమించి మానసిక వైకల్యాన్ని పెంచుకుంటే అన్ని రంగాల్లో ముందుకు వస్తారని స్పష్టం చేశారు. నేటి పోటీ ప్రపంచం కి దీటుగా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ తమ ప్రతిభను చాటుకోవాలనారు. తల్లిదండ్రుల కలలను ఉపాధ్యాయుల యొక్క శ్రమను గుర్తించి విద్యను విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాలు త్వరగా సాధిస్తారని వివరించారు. చిన్న మోటివేషన్ కథల రూపంలో పిల్లలకు అర్థమయ్యే విధంగా వారి గోల ని ఎలా సెట్ చేసుకోవాలి, ఆ గోల్ ని రీచ్ అవ్వాలంటే ఏం చేయాలి? టైం ఎలా మేనేజ్ చేసుకోవాలి అనే ప్రతి ఒక్క అంశం పైన వివరించడం జరిగింది. కార్యక్రమంలో సాంఘిక గురుకుల బాలుర విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య ఉపాధ్యాయులు అజిత, అన్నపూర్ణ సరస్వతి విద్యార్థులు పాల్గొన్నారు

# పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



తుర్కపల్లి, జూలై 05,మన సాక్షి:
తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. పెద్దతండ గ్రామంలో మోతిలాల్, గొల్లగూడెం గ్రామంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి నాయక్, బిల్యానాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి,రాజేష్ నాయక్, సాగర్ల పరమేష్ యాదవ్ , ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు నాయక్, హరి నాయక్ , లచ్చిరాం , భాస్కర్, నల్ల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల పెన్షన్ రూ:6 వేలు ఇవ్వాలి



సూర్యాపేట,జులై 05,మన సాక్షి:వికలాంగుల పెన్షన్ రూ:6 వేలు రూపాయలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొంఓడ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశీం అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జమ్మిగడ్డ డాక్టర్ బాబు జగజీవన్ రావ్ భవన్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల లో భాగంగా వికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెన్షన్ ఇస్తానని నేటికీ ప్రభుత్వం ఏర్పడి 18 నెల గడుస్తున్నా వికలాంగుల పెన్షన్ పెంచకపోవడం దారుణమని ఆయన అన్నారు. వికలాంగులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇళ్లలో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి, కనుకుంట్ల వెంకన్న,ఎం ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు, వికలాంగుల హక్కులపోరాట సమితిజాతీయ నాయకులు కర్ల విజయరావు, మహిళా రాష్ట్ర నాయకురాలు రావిస్నేహలత చౌదరి ,జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా, నాయకులు వేముల వెంకన్న,చింత సాంబయ్య ,మిద్దె సైదులు, సోమపంగు శ్రీకాంత్, బోల్లికొండ వెంకన్న ,నూకపంగు గురవయ్య ,కటకం బ్రహ్మచారి, పేర్ల సోమయ్య ,గుండు శ్రీనివాస్ ఇంద్రాల పిచ్చయ్య, రూపా రాణి , వీరబాబు ,జలగం శ్రీరాములు కళింగ రెడ్డి ,నగేష్, పుల్లయ్య, రామచంద్రు, వీరారెడ్డి, బోసు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు తరలిరావాలి

శాలిగౌరారం,జులై 05,మన సాక్షి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ శనివారం తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ జులై 14న తుంగతుర్తి నియోజకవర్గం మాలిపు రంలో రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేయన్నారని తెలిపారు .ఈ రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభకు ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిల ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి నేతృత్వంలో జూలై 14న పెద్ద ఎత్తున ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, లబ్ధిదారులు తరలిరావాలని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులను పేదలకు ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ అందజేస్తుంద న్నారు.శాలిగౌరారం మండల వ్యాప్తంగా సుమారు దాదాపుగా అర్హులైన 1312 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. సుమారు 2100 మంది యాడింగ్ అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లబ్ధిదారులు ప్రజలు తరలిరావాలన్నారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి



గుర్రంపోడ్, జులై 05, మన సాక్షి :
ఎన్నికల విధులను సమర్ధవంతగా నిర్వర్తించాలని తహశీల్దార్ పి.శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బీఎల్ఎ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఒత్తిడికి లోనూ కావొద్దన్నారు. బూత్ స్థాయి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ కార్డును పరిశీంచాలన్నారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్లు బాలు,దేవేందర్ ఎన్నికల పత్రాలపై బీఎల్ఎలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్,ఆర్ఎ లు నజీర్,హకీం, జూనియర్ అసిస్టెంట్లు గోవర్థన్, సందీప్,రామకృష్ణ, యాదగిరి, రాంరెడ్డి, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి టీ.బి ముక్త్ భారత్ వైద్య శిబిరం



కల్లూరు,జులై 05,మన సాక్షి' ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో కల్లూరు ఎన్ఎస్పి లోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ నందు టీబీ వ్యాధి పై అవగాహన వైద్య శిబిరము డాక్టర్ వినీత్ చే నిర్వహించడం జరిగిన ది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ మాట్లాడుతూ టీబీ వ్యాధి సోకడానికి అవకాశం ఉన్న ఈ కింద తెలుపబడిన వ్యక్తులు తరచు టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి, అప్పుడే ఈవ్యాధిని మన దేశం నుండి తరిమివేయగలం అని షుగర్ వ్యాధిగ్రస్తులు,పోషకాహార లోపం ఉన్నవారు,ధూమపానం,మద్యపానం చేయువారు,గడచిన 5 సంవత్సరాలలో టీబీ వ్యాధి సోకిన వారు వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు మురికివాడలో నివసించువారి కి ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువ గా ఉండే అవకాశం ఉంది అని డాక్టర్ తెలిపారు.టి. బి వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తాయని అన్నారు.అలాగే వ్యాధి లక్షణాలు గురించి వివరించి అనుమానితుల నుంచి తెమడ శాంపిల్స్ తీసుకోవడం జరిగినది తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినీత్,హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, సూపర్వైజర్ రామారావు, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సురేష్,ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్, ఎ యన్ యం భారతి,నాగమణి,ఆశా కార్యకర్తలు నిర్మల, లక్ష్మీకాంతమ్మ, సుగుణ, సునీత, జములమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలి

**- జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య**



నాగారం,జులై 05,మన సాక్షి:ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శనివారం నాగారం మండలం నాగారం బంగ్లా లో పెసర సోమిరెడ్డి వ్యవసాయ క్షేత్రం లో మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచిగా నీటి వసతి ఉన్న రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు..ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని వి.ప్రమిత, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్,పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతులు కట్ట శేఖర్ రెడ్డి, గుంతకండ్ల సురేష్ రెడ్డి, ముత్యం రెడ్డి, జగదీష్ రెడ్డి, బాలాగాని సోమయ్య, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చీమల వెంకన్న,సోమ్లా, మంగమ్మ, భరత్ తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన వారాహి నవరాత్రోత్సవాలు



సూర్యాపేట రూరల్,జులై 05,మన సాక్షి:మున్సిపల్ పరిధి లోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి దేవాల యంలో నిర్వహించిన వారాహి నవరాత్రోత్స వాలు శుక్రవారం రాత్రితో ముగిసినట్లు దేవాలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ తెలిపారు. జూన్ 26 నుంచి ఈ నెల 4 వరకు ప్రతి రోజు అమ్మవారికి అభిషేకం, మహిళా భక్తులచే కుంకుమ పూజలు నిర్వహించామన్నారు. శుక్రవారం సాయంత్రం వారహి హెూమం నిర్వహించిన అనంతరం పూర్ణాహుతి, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామన్నారు. హైద్రాబాద్, విజయవాడ, ఖమ్మం, వైరా, మిర్యాలగూడ, నల్లగొండతో పాటు దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలకు భక్తులు హాజరైనట్లు తెలిపారు. నవరాత్రోత్సవాల నిర్వాహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సాగర్ నుండి వాడపల్లి వరకు చేపల వేట నిషేధం..!

**- మత్స్య శాఖ సహాయ సంచాలకులు చరిత**



నల్లగొండ ,జూలై 05 ,మన సాక్షి:చేపల ప్రత్యుత్పత్తి కారణ ంగా నాగార్జునసాగర్ రిజర్వాయ ర్, దిగువ ప్రాంతం, వాడపల్లి వరకు ఈనెల 1 నుండి ఆగస్టు 31 వరకు చేపల వేటను నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు చరిత ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల మత్స్యకారులు ఈ నెల 1 నుండి ఆగస్టు 31 వరకు పైన పేర్కొన్న నిర్దేశిత ప్రాంతంలో చేపల వేట చేయరాదని, ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి చేపల వేట కొనసాగించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# త్రిబుల్ ఐటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ..!



కొండమల్లేపల్లి,జూలై 05,మన సాక్షి:నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థిని బొడ్డుపల్లి స్పందన పదవ తరగతిలో జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు (561) సాధించి నేడు బాసర ఐఐఐటి బాసర లోను సీటును సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయి సీటు సాధించడం మా పాఠశాలకు గర్వం కారణమని, బొడ్డుపల్లి స్పందనలు అభినందించారు. తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తోటి స్నేహితులు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పెద్ద ఎత్తున అభినందించారు.

# సొసైటీ చైర్మన్ పరామర్శించిన నగేష్ షెట్కార్



కంగ్టి, జులై 05, మన సాక్షి : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల్ తుర్కవడగాం గ్రామానికి చెందిన కంగ్టి సొసైటీ చైర్మన్ మారుతీ రెడ్డి బైక్ ఆక్సిడెంట్ జరగటంతో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ లో చికిత్స పోదుతున్న విషయం తెలుసుకొని ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ ఆసుపత్రి కి వెళ్లి ఆయనను పరామర్శించి డాక్టర్తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఇందులో సొసైటీ డైరెక్టర్ కుపేందర్ రెడ్డి,గోపాల్, రామకృష్ణ రెడ్డి,పండరి, సంతోష్ రెడ్డి ఉన్నారు.

# శేఖర్ బాబును అభినందించిన మాజీ ఎమ్మెల్యే



శాలిగౌరారం జూలై 05,మన సాక్షి:శాలిగౌరారం లయన్స్ అధ్యక్షులు గా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన గుజలాల్ శేఖర్ బాబు ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఘనంగా శాలువా తో సన్మానించి అభినందించారు. అనంతరం క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు ను కూడా సన్మానించారు. క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి గుర్తి%శీ%పు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్యం అందించేందుకు వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్, మాజీ అధ్యక్షులు కట్ట వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్,దుబ్బ వెంకన్న, బాకీ వెంకన్న,బట్ట వీరబాబు, రాపాక రాజు,నిమ్మల సురేష్, తీగల వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య

## – ఏఈవో నాగేందర్



కంగ్టి, జూలై 05, మన సాక్షి:రైతులకు 11 అంకెల తో ప్రత్యేక కారు ్డను ఇవ్వాలని కేంద్రం భావిస్తుందని ఏఈవో లు వా న్మ ం డ ప్ల , నాగేందర్ అన్నారు. శనివారం కంగ్టి మండల తడ్కల్ క్లస్టర్ పరిధిలోని ఎడ్లబండి తాండలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్లో నమోదు చేశారు.భోర్గి క్లస్టర్ పరిధిలో 2200 మంది రైతులు ఉండగా ,630 రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకున్నారని తెలిపారు.గ్రామంలో రైతుల వద్దకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ నమోదు పట్ల అవగాహన కల్పించారు. భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ తీసుకొని రావాలి నమోదు ప్రక్రియ రిజిస్ట్రేషన్ సమయంలో రైతుల సెల్ నెంబర్ కు మూడుసార్లు ఓటిపి వస్తుంది. ఓటిపిని ఏఈఓ వద్ద ఉన్న యాప్ లో నమోదు చెయ్యగానే సదరు రైతుకు విశిష్ట రైతు గుర్తింపు సంఖ్య వస్తుందని తెలిపారు.

# విపత్తుల నిర్వహణ అందరు బాధ్యత..!




నల్లగొండ,జూలై 05,మన సాక్షి:విపత్తుల నిర్వహణ అందరి బాధ్యత అని జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద ఏర్పాటైన ఆపదమిత్ర వాలంటీర్లు, జిల్లా అధికారులతో చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వరదలు, తుఫాన్లు, భూకంపాలు, ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించినప్పుడు జాతీయ విపత్తు నిర్వహణ బృందం, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు అక్కడికి చేరుకునే లేపే సహాయకరంగా ఉండేందుకుగాను అన్ని జిల్లాలలో ఆపద మిత్రుల ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నల్గొండ జిల్లాలో ఆపద మిత్రుల నియామకం, శిక్షణ కార్యక్రమాలు,చేపట్టిన వివిధ రకాల అవగాహన కార్యక్రమాలపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ బృందానికి వివరించారు.అనంతరం నావల్ ప్రకాష్ మాట్లాడుతూ ఆపదమిత్రలు ప్రత్యేకంగా వారి గ్రామాల్లోనే కాకుండా దగ్గర్లోని గ్రామాల్లో సైతం విపత్తు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. మరో సారి జిల్లాలో ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణలో తనను తాను కాపాడుకుం టూనే ప్రజల ప్రాణాలు ఎలా కాపాడాలో నేర్చుకోవాలని, ఈ విషయాలను వాలంటీర్లు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి గౌతం మాట్లాడుతూ ప్రత్యేకించి విపత్తు నిర్వహణకై జిల్లా స్థాయిలో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, ఆపదమిత్ర కార్యకలాపాలను, విపత్తు నిర్వహణపై ఆయా శాఖల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో అప్లోడ్ చేయాలని , రాష్ట్రస్థాయిలో విపత్తు నిర్వహణకు సంబంధించి ముఖ్యమైన జిల్లా అధికారులతో టెలిఫోన్ డైరెక్టరీని రూపొందిస్తున్నం దున వివరాలను వెంటనే పంపించాలని, పాఠశాలలు, ఆసుపత్రుల భద్రతకు సంబంధించిన పాలసీలను ఆయా శాఖలు తప్పనిసరిగా అనుసరిం చాలని, త్వరలోనే నల్గొండ జిల్లాలో విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఆపదమిత్ర లు బాగా పనిచేస్తున్నారని ,వారికి మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాన్ని ఇచ్చామని, విపత్తుల సమయంలో ఆపద మిత్రల సహకారం ఎంతో గొప్పదని ,జిల్లాకు సంబంధించిన విపత్తు నిర్వహణ ప్రణాళికను రెండు, మూడు వారాల్లో సమర్పిస్తామని, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఉందని తెలిపారు . ఈ సమావేశంలో జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్, వసీం ఇక్బాల్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదేశ్ కుమార్ ,ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఆపదమిత్ర వాలంటీర్లు, తదితరులు హాజరయ్యారు

# యువత క్రికెట్ లో రాణించాలి

## – మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



సూర్యాపేట,జూలై 05,మన సాక్షి:
యువత క్రికెట్లో రాణించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం కుడకుడలో ఎస్ జి ఎం క్రికెట్ గ్రౌండ్ లో ఇటీవల జరిగిన సూర్యాపేట నియోజకవర్గ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చాటుకోవాలన్నారు.క్రీడలు మానసికోల్లాసంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా అన్నదాత వెన్న రవితేజ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,డాక్టర్ సుధీర్, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, ఉపేందర్, మనీ, దేవేందర్ గౌడ్, వెన్న శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే ప్రభుత్వం భర్తీ చేయాలి



సూర్యాపేట,జులై 05,మన సాక్షి:
నిరుద్యోగులు సంఘటితమై శాంతియుతమైన పోరాటం ద్వారానే నిరుద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు, డాక్టర్ పృధ్విరాజ్ యాదవ్, అశోక అకాడమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పాలకూరి అశోక్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాల సాధనకై అనుములపురి జనార్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శనివారం ఏర్పాటుచేసిన నిరుద్యోగ విద్యార్థి మహాసభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగులు సంఘటితం కావాలి తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని, గతంలో తెలంగాణ మహాసభ ఇక్కడి నుంచే ప్రారంభమైందని, బండి యాదగిరి లాంటి వాళ్ళు ఈ ప్రాంతం వారేనని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యాన్ని, మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు వేణు కుమార్, చామకూరి రాజు, జి,వి, గౌడ్, ఇంద్ర నాయక్, అర్జున్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్,ఎల్, నాగేశ్వరరావు నాయక్,భద్రు,తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనం భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నలగొండ,జూలై 05,మన సాక్షి: నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రహదారిలో కోటి 34 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాలసదనం పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారుశనివారం ఆమె బాలసదనం నిర్మాణ పనులను పరిశీలించారు. బాలసదనం ఆవరణలోకి వర్షపు నీరు రాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని అన్నారు.బాల సదనం పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.కాగా ఈ బాలసదనంలో అదనపు బ్లాకులనిర్మాణానికి గాను 60 లక్షల రూపాయల అదనపు బడ్జెట్ కావాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆమె ఆదేశించారు.
నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముజాబ్ అహ్మద్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పీర్ల పండుగ..కులమతాలకతీతంగా మొహర్రం



కంగ్టి, జులై 05, మన సాక్షి:మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగ సందడి గ్రామంలో మొదలైంది.కంగ్టి మండలంలో పీర్ల పండుగ కుల, మత, బేధాలు లేకుండా, హిందూ ముస్లింలు కలిసి నిర్వహిస్తారు. బతుకుదెరువు కోసం హైదరాబాదుతో పాటు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా మొహర్రానికి తమ సొంత గ్రామాలకు తిరిగి వస్తారు. చివరి రోజైన సోమవారం పీర్ల ఊరేగింపును పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

షర్బత్ పంపిణీ:
చరిత్ర ప్రకారం మొహర్రం మాసం ఇస్లామిక్ నూతన సంవత్సరం ఆరంభాన్ని సూచిస్తుంది. పది రోజుల పాటు జరిగే యుద్ధంలో ఇమామ్ హుస్సేన్ వీరమరణం పొందాలని నమ్ముతారు. ఆయనకు శాంతి కలగాలని ముస్లింలు మొహర్రం నెలలోని 9,10 రోజుల్లో ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ సమయంలో ఎటువంటి వేడుకలు చేయరు. ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యులు కర్బలా మైదానంలో నీరు లేక అలమటించిన దుర్భర పరిస్థితిని స్మరించుకుంటూ అటువంటి కష్టాలు ఎవరికీ రాకూడదనే ఉద్దేశంతో షర్బత్ తయారుచేసి పంపిణీ చేయడం అనవాయతిగా ఈ సంప్రదాయం ప్రకారం మొహర్రం రోజుల్లో గ్రామాల్లో ప్రధాన వీధులతో పాటు పీర్లను ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో షర్బత్ తయారుచేసి ప్రజలకు పంపుతారు. కొన్నిచోట్ల బెల్లం పంపిణీ చేస్తారు. ఇది త్యాగం కరుణకు ప్రతీకగా నిలుస్తుంది.

అలవా ఆట ప్రత్యేక ఆకర్షణ:
పీర్లు అనగానే అలవా ఆట అందరిని గుర్తుకొస్తుంది. కట్టెలను ఒకచోట చేర్చి వాటిని మండించి, ఆ మంట చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడడం ఈ పండుగలు ప్రధాన ఆకర్షణ ముఖ్యంగా యువకులు అలవా ఆటల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి




గోదావరిఖని,జూలై 05, మన సాక్షి: చిరువ్యాపారుల సంక్షేమం కోసం ప్రభుత్వ%శీ% ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం వార సంతలో వ్యాపారులకు రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. పి ఎం స్వనిధి పథకం వీధి వ్యాపారులకు వరమని అన్నారు. సమయానికి వాయిదాలు చెల్లిస్తూ సకాలంలో రుణం తీర్చినట్లయతే తరువాతి రుణం అంతకంటే పెద్దమొత్తంలో మంజూరవుతుందని అన్నారు. మైక్రో ఫైనాన్స్ వడ్డీ ల బారిన పడకుండా ఉండడానికి వీధి వ్యాపారులకు ఎలాంటి హామీ లేకుండానే పి ఎం స్వనిధి రుణం మంజూరవుతుందని అన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం , పరిసరాల పరిశుభ్రత , కుక్క కారు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం తదితర అంశాలపై కూడా వారికి అవగాహన కల్పించారు. అంతకముందు వైట్ ఇంక్ లైన్ కాలనీ చేపట్టిన పిచ్చి చెట్లు , తుప్పలు , పొదల తొలగింపు పనులను కూడా ఆయన పర్యవేక్షించారు. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. అన్నపూర్ణ కాలనీ ప్రభుత్వ పాటశాల గోడ లపై చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. హెూటళ్లు , రెస్టారెంట్ లలో పరిశుభ్రత తీరును పరిశీలించారు . నిలువ చేసిన అనారోగ్యకర పదార్థాలను గుర్తించి జరిమానా విధించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ శానిటరి ఇన్స్పెక్టర్ కిరణ్ , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



భీంగల్,జులై 05,మన సాక్షి:
భీంగల్ మండలంలో బెజ్జోర గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు బెజ్జోర గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దూరి భాస్కర్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు , ఉపాధ్యాయ బృందం కలిసి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అలాగే ఏకరూప దుస్తులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు మద్దూరి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అనుభవం గల ఉపాధ్యాయ బృందంచే విద్యా బోధనతో నేర్పించడం జరుగుతుంది. విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం ఇలాంటి అన్ని సౌకర్యాలు ప్రభుత్వము ద్వారా అందించడం జరుగుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేర్పించాలని తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయుడు హఫీజుద్దీన్ ఉపాధ్యాయులు సత్యనారాయణ కన్నాల శ్రీనివాస్ రాజ్ కుమార్ శ్రీనివాస్ మారుతి శోభ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలన



జగిత్యాల, జులై 05,మన సాక్షి:
జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు,శుభ్రత, భౌతిక సదుపాయాలు, రోగులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో నిర్మాణంలో ఉన్న గదులను పరిశీలించి అవి త్వరితగతిన పూర్తి అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా చూడాలని సూచించారు. ఇక కేంద్రంలోని శుభ్రతను కచ్చితంగా పాటించడంతో పాటు అత్యవసర వైద్య పరికరాలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని, అవసరమైతే కొత్త పరికరాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచనలు ఇచ్చారు.

## మొహరం వేడుకలను ప్రశాంతగా జరుపుకోవాలి




రామన్నపేట(ము)ద్రం, జులై 05,మన సాక్షి: అన్నమయ్య జిల్లా మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగే మొహరం వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సూచించారు. శనివారం ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ జరిగే మొహరం పండుగను గ్రామీణ ప్రజలు కుల, మతాలకు అతీతంగా కలిసి మెలిసి జీవించాలని తద్వారా సుఖమైన జీవితం సాధ్యమౌతుందన్నారు. మొహరం వేడుకల సందర్భంగా ఎలాంటి వివాదాల జోలికి వెళ్ళవద్ద ని, గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. అలాగే శనివారం, ఆదివారం మొహరం పండుగ జరిగే గ్రామాల్లో పోలీస్ ఫికెట్ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశం లో ఎస్సై డి. రమేష్ బాబు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కూల్ వ్యర్థాలు, మురికి నీరుతో కాలనీవాసుల ఇబ్బందులు



మిర్యాలగూడ, జులై 05, మన సాక్షి:
మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల మురికి నీరు వ్యర్థాలు కాలనీలోకి ప్రవహిస్తున్నాయని, అదే రోడ్డుపై స్కూల్ బస్సులు వెళ్లడం వల్ల మురికి వాసన వల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ 25 వ వార్డు ఇన్చార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డికి తెలియజేయగానే శనివారం శ్రీ చైతన్య స్కూల్ కృష్ణ కాలనీ వద్దకు వెళ్లి కాలనీవాసులు తో కలిసి స్కూల్ యాజమాన్యంతో మాట్లాడారు. పేరుకు కార్పోరేటర్ స్కూల్ పేరుకుపోయిన వ్యర్థాలు వల్ల కృష్ణ మానస కాలనీ వాసులు ఇబ్బందులు పడుతూన్నారని, స్కూల్ మెయిన్ గేట్ ముందు స్కూలుకు సంబంధించిన డ్రైనేజీ నీ గేటు ముందే వదిలేయడంతో రోడ్లపై డ్రైనేజీ వాటర్ వరదల ప్రవహిస్తూ అపరిశుభ్రంగా తయారయ్యాయన్నారు. కాలనీవాసులను అత్యంత ప్రమాదక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్పోరేటర్ స్కూళ్ల వ్యవస్థ పై స్పందించి ఏర్పాటుకు ముందు స్కూల్ కు సంబంధించిన డ్రైనేజీ వాటర్ ద్వారా ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడకుండా ఉండాలని మరియు రోడ్డు సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకొని కాలనీవాసులు ఇబ్బంది పెట్టకుండా యజమాన్యం దృష్టికి తీసుకెళ్లి మీ వ్యవస్థను సజావుగా సాగించుకోవాలని లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని కాలనీవాసుల సమక్షంలో స్కూల్ యజమాన్యానికి తెలియజేశారు.

## ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదులను తక్షణమే కూల్చివేయాలి



జగిత్యాల, జులై 05,మన సాక్షి:
ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి, ప్రమాదకర స్థితిలో ఉన్న తరగతి గదులను తక్షణమే కూల్చివేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ధర్మపురి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సానిటేషన్ అంశంపై అధికారులతో సమీక్షించారు. డ్రైనేజీ, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి పరిశుభ్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండటంతో గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించి, లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. తరువాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ అధికారులు నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని స్వయంగా చెట్లు నాటారు. కలెక్టర్ ధర్మపురి కేంద్రంలో స్వయం ఉపాధితో అగరత్తులు తయారు చేస్తున్న వారిని కలసి, తయారీ విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ప్రోత్సహిస్తూ మరింత పరిమాణంలో ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జ్ తహసిల్దార్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లక్షల మంది ఆకలి తీర్చడం గొప్ప విషయం



నల్లగొండ, జులై 05 ,మన సాక్షి:
వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న రోగుల వెంట వచ్చే వారి సహాయకులకు మూడు సంవత్సరాలుగా సుమారు నాలుగు లక్షల మంది ఆకలి తీర్చడం గొప్ప విషయమని, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఈ కౌన్సిల్ చైర్మన్ పీఎంజేఎఫ్ లయన్ టి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జులై 5 2022వ సంవత్సరంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో ద్వారా చేపట్టిన నిత్య ఉచిత అల్పాహార కార్యక్రమంలో నేటికి మూడు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి సహాయకులకు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు సుమారు 400 మందికి అల్పాహారాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఈ నిత్య ఉచిత అల్పాహార కార్యక్రమం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కౌన్సిల్ చైర్మన్ టి. రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీల్స్ ఆన్ వీల్స్ ఫౌండేషన్ అధ్యక్షులు పీఎంజేఎఫ్ భీమయ్య జగిని, సెక్రటరీ పీఎంజేఎఫ్ లయన్ మోహన్ రావు తీగల, ట్రెజరర్ సతీష్ కుమారి కోడె, సర్వీస్ కో ఆర్డినేటర్ పీఎంజేఎఫ్ లయన్ శివ శంకర్ సింహాద్రి, ఉపాధ్యక్షులు లయన్ గోలి అమరేందర్ రెడ్డి, ఫస్ట్ వైస్ గవర్నర్ కే వి ప్రసాద్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ రామకృష్ణ కృష్ణ చిలుకూరి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ అశోక్ రెడ్డి గట్టుపల్లి. రీజనల్ చైర్మన్ బుర్రి భూపతి రెడ్డి,ఎదుల్ల అంజిరెడ్డి.ఉరవకొండ ప్రభాకర్ రెడ్డి. మిర్యాల యాదగిరి. జెల్లా ధశరద. ప్రకృతి ప్రేమికుడు పర్యావరన పరిరక్షణకు కృషిచేస్తూన్న గొప్ప వ్యక్తి సురేష్ గుప్తా.లయన్ గట్టుపల్లి రవీందర్ రెడ్డి, మామిడి శ్రవణ్ మరియు రీజియన్ చైర్మన్ లు. జోన్ చైర్మన్లు.నల్గొండ పట్టణంలో ని 17 క్లబ్ ల నాయకులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ కోత.. వేళలు ఇవే

మిర్యాలగూడ, జులై 05, మన సాక్షి : నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం లోని యాద్గార్ పల్లిలో నేడు ఆదివారం కొత్త సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ లైన్ ఎరెక్షన్ మరియు కొత్త గా ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనులు చేయుచున్నందున విద్యుత్ అంతరాయం ఏర్పడినట్లు ఏఈ అమర్ సింగ్ తెలిపారు. మొత్తం ఇండస్ట్రియల్– 2 ఫీడర్ మరియు ఇండస్ట్రియల్ 3 ఫీడర్ పరిధిలో ఉన్న , సూర్య, వసుంధర, మహాలక్ష్మి, ఆర్ ఎస్ వి కామోడిటీస్ మిల్లులకు ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 04.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును. గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించ గలరని కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటీకీ ఆరుగురు విద్యార్థులు ఎంపిక



కంగ్టి, జులై 05, మన సాక్షి :
బాసర ట్రిపుల్ ఐటీకి మండలం నుంచి ఆరుగురు ఎంపికైనట్లు మండల విద్యాధికారి రహీమొద్దీన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన కంగ్టి జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి ఒకరు భాగ్య ఎంపిక కాగా,తడ్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి ఐదుగురు 1,సుహానా 2, కీర్తన 3, పి. వైష్ణవి 4, పి.సందీప్ 5, జె.సందీప్ విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈవో అన్నారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలే తమని ఈ స్థాయికి ఎదిగేలా చేశాయని విద్యార్థులు గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఆయా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, అంజన, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ తట్టి సావిత్రి వీరేశం, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

## సచివాలయ సిబ్బంది సేవలు మరివిలేనివి



రామసముద్రం,జులై 05,మన సాక్షి: అన్నమయ్య జిల్లా మండలంలోని ఊలపాడు గ్రామ సచివాలయ ఉద్యోగుల సేవలు మరువలేనివని గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ నరసాపురం రవి మండలం వైసీపీ బిసి అధ్యక్షులు రెడ్డివీరే గౌడ్, ఉపసర్పంచ్ రమేష్ పేర్కొన్నారు. ఊలపాడు గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బదిలీ పై వెళుతున్న సిబ్బంది ని నరసాపురం రవి, రెడ్డివీరే గౌడ్, రమేష్ నాయకులు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాడి నాటి నుండి తమ గ్రామంలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన సిబ్బంది బదిలీపై వెళుతుంటే కొద్దిగా బాధగా ఉన్న ఉద్యోగస్తులకు బదిలీలు సర్వ సాధారణం అన్నారు. ఎక్కడ పని చేసినా ప్రజలమార్ననలు పొందుతూ ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో నరసాపురం రవి, రెడ్డివీరేగౌడ్, ఉపసర్పంచ్ రమేష్, రామన్న గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూతురు పుట్టినరోజున స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

**నేత్ర, అవయవ దానంకు తల్లి, కొడుకు అంగీకారం**




గోదావరిఖని టౌన్,జూలై 05, మన సాక్షి:స్థానిక పవర్ హౌజ్ కాలనీకి చెందిన కాంపెల్లి జయ, ఆమె కుమారుడు శివ గణేష్ స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. జయ కూతురు సుప్రియ బర్త్ డే సందర్భంగా జయ తోపాటు కొడుకు శివ గణేష్ కూడా మరణానంతరం నేత్ర , అవయవాలను దానం చేయడానికి అంగీకారాన్ని ప్రకటించారు. శనివారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, మహిళా ప్రతినిధిరాలు శశికళకు వారి అంగీకార పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారికి ఆర్గాన్ డోనర్ కార్డులతోపాటు అభినందన పత్రాలను అందజేశారు. డీఎంఎల్టీ కోర్సు చేస్తున్న శివ గణేష్ తీసుకున్న నిర్ణయాన్ని అగీకరిస్తూ, తల్లి జయ కూడా ముందుకు రావడం పలువురికి ఆదర్శంగా నిలిచారని లింగమూర్తి, శశికళ కొనియాడారు. తల్లి, కొడుకును సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు తదితరులు అభినందించారు.

## ఘనంగా పీర్ల పండుగ



శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి: శేరిలింగంపల్లి డివిజన్, నెహ్రూ నగర్లో పీర్ల పండుగను ఈ సంవత్సరం కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు. మత సామరస్యాన్ని చాటిచెప్పే ఈ మొహర్రం పండుగను కుల మతాలకతీతంగా భక్తులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బస్తి భక్తులు మాట్లాడుతూ, శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగాలకు ప్రతీకగా మొహర్రం పండుగను జరుపుకుంటామని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతిరోజూ ఊదుపోగలు, డప్పుల మోతలు, చర్లకోలతో “దులో దులా” అంటూ పీర్లను ఊరేగింపు చేస్తారు. ముఖ్యంగా జలీల్, అంకుష్, చాంద్ పాషా పీర్లను భక్తులు విశేషంగా ఆరాధిస్తారు. చావడి నుండి పీర్లను బయటకు తీసేటప్పుడు ముందుగా జలీల్‌ను బయటికి తీస్తారు. ఆ తరువాత దూల దూలం అంటూ, జలీల్ పాషా పీర్‌ను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దుంకి, చావడి ముందున్న అగ్నిగుండంలో పీర్లను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ దూకుతారు. గుండంలో దూకిన తరువాత గుండం చుట్టూ “దూల ఆటలు” ఆడుతూ తిప్పుతారు. ఈ కార్యక్రమంలో , మహమ్మద్ అక్బర్, రషీద్ రఫిక్, బషీర్, ఎండ్ షబ్బీర్, ఝూనగిరి,యోనాస్, సమాధానం,సమీర్, తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో గడ్డి మందు తాగి వృద్ధుడు మృతి..!



పెన్ పహాడ్ జూలై 05,మన సాక్షి: అనారోగ్యంతో వృద్ధుడు గడ్డి మందు తాగి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చేదేళ్ల గ్రామానికి చెందిన వేన్న వెంకటరెడ్డి వయస్సు 58సం.లు అను అతను మృతి చెందినట్లు పెన్ పహాడ్ ఏఎస్ఐ రాములు తెలిపినారు వివరాలలోకి వెళితే, కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా జీవితమే విరక్తి చెంది శనివారం ఉదయం 6 గంటల 20 నిమిషాలకు తన ఇంటిలో ఎవరికి కనబడకుండా గడ్డి మందు తాగి బయటికి వచ్చి తన భార్య అయిన పద్మకు చెప్పగా వెంటనే వారందరూ కలిసి వేంకట రెడ్డిని సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలించినారు. చికిత్స పొందుతూ శనివారం వెంక రెడ్డి చికిత్స పొందుతూ మధ్యాహ్నం 12:50 కి మరణించినాడు అని అతని కొడుకు అయినా వెన్న నవీన్ రెడ్డి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా ఏ ఎస్ ఐ టి రాములు కేసు నమోదు సేసి దర్యాప్తు జరుపుతున్నారు....

# పథకాల అమలు పరిస్థితుల పై సమీక్ష



జగిత్యాల,జులై 05,మన సాక్షి: వనమహోత్సవం,ఇందిరమ్మ ఇల్లు, పథకాల అమలు పరిస్థితులపై జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, లక్ష్యాలను సాధించే ందుకు అన్ని విభాగాలు సమన్వయం కలిగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఎక్కడా పనులు ఆలస్యమవుతున్నా వాటిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడంలో అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. వనమహోత్సవం సందర్భంగా జిల్లాలో వనరక్షణ, పచ్చదనం పెంపుదల కోసం మండలాల వారీగా లక్ష్యాలు నిర్దేశించామని, ప్రతి గ్రామంలో, స్కూల్ ఆవరణల్లో, ప్రభుత్వ కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. నాటిన ప్రతి మొక్క జీవన శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లతా, డీఆర్‌డిఏ అధికారి రఘువరన్, డిపిఒ మధు సూదన్, అన్ని మండలాల ఎంపిడిఓలు మరి యు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డిపో అభివృద్ధికి డ్రైవర్లు సహకరించాలి



తొర్రూరు,జూలై 05, మన సాక్షి: వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ అధిక మైలేజీ (కెఎంపిఎల్) సాధించి డిపో అభివృద్ధికి ప్రతి డ్రైవర్ సహకరించాలని,తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి కోరారు. శనివారం డిపో ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అత్యధిక కెఎంపిఎల్ సాధించిన డ్రైవర్లకు ఆమె ప్రోత్సాహక చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ పద్మావతి మాట్లాడుతూ, డ్రైవర్ డి. రాంచంద్ అత్యధిక కెఎంపిఎల్ సాధించి మొదటి స్థానంలో, డ్రైవర్ వి. నర్సయ్య రెండవ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. డ్రైవర్ల కృషితోనే డిపో అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటిస్తూ సేవల పరంగా ఉత్తమ ప్రదర్శన కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్, ఎంసీ గోపాల్ రెడ్డి, ఇతర డిపో ఉద్యోగులు పాల్గొన్నారు...

## రెసిడెన్షియల్ కళాశాల తనిఖీ..!



కొల్చారం, జులై 05, మన సాక్షి: ప్రభుత్వ రెసిడెన్షియల్ గురుకులాలలో సౌకర్యాలను మెరుగుపరచడంలో, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం ఆయన ఆకస్మిక పర్యటనలో భాగంగా కొల్చారం మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, మరియు కళాశాలను తనిఖీ చేశారు . తరగతి గదులు, హాస్టళ్లు, మరుగుదొడ్లను పరిశీలించి, అవసరమైన చోట మెరుగుదలలను సూచించారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మెనూపై ఆరా తీశారు. కల్పిస్తున్న వసతుల వివరాలను ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని మరింత సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తామన్నారు.

## ధూపహాడ్ గ్రామంలో చోరీకి యత్నం..!

**– చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి**

**– పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**

పెన్ పహాడ్,జూలై 05,మన సాక్షి: మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో వ్యక్తి చోరీకి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పత్తిపాక సైదులు ఇంటికి తలుపు గడియ పెట్టి సమీపంలోని గాల్ మిషన్ వద్దకు వెళ్ళగా తలుపు గడియ తీసి ఒక వ్యక్తి బీరువాను పగలగొట్టి చోరీకి పాల్పడగా అదే సమయానికి ఇంటికి విచ్చేసిన సైదులు గుర్తుతెలియని వ్యక్తిగా గమనించి పక్కా ఇంటిలో ఉన్న వారికి తెలియజేయగా గ్రామస్తులు గుమ్మిగుడి చోరీకి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు చోరీకి పాల్పడిన వ్యక్తి మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు.. అతనిపై పత్తిపాక సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యాదగిరి తెలిపారు...

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**– బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**



నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి : అనారోగ్యంతో చికిత్సలు పొందిన బాధితులు 5 గురికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కు లను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ పంపిణీ చేశారు. దేవేంద్రమ్మ కు 60 వెలు, మల్లేష్ కు 37వేల5 వందలు, శివలీలకు 18 వెలు, జామున రాణికి 12 వెలు, సంతోషమ్మ కు 10 వేల 5వందల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందినందున వారికి సి ఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,పాలమూరు ఎంపి డి కే. అరుణ సహకారంతో మంజూరు అయ్యాయని తెలిపారు. పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన వారికి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, శ్రీనివాస్,మహదేవ్,కుమారస్వామి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల కల నెరవేరుతున్న వేళ



మిర్యాలగూడ, జులై 05, మన సాక్షి: స్థానిక రెడ్డి కాలనీ 20వ వార్డులోని కోదండ రామాలయం ఎదురుగా ఉన్నటువంటి ట్రాన్స్ఫారం గుడికి వచ్చి పోయే భక్తులకు ఇబ్బందిగా ఉంటూ తరచూ రిపేర్లు వస్తున్న మూలాన ఈ ట్రాన్స్ఫారంను మార్చాలని ఆలయ నిర్వహకులు గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వ నాయకులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. పార్టీలను పక్కనపెట్టి గతంలో ఎన్నోసార్లు గత శాసనసభ్యులకు ట్రాన్స్ఫారం సమస్యను విన్నవించుకున్నప్పటికీ పెడచెవిన పెట్టి వ్యవహరించిన అందరికీ తెలిసిందే. ఈ ట్రాన్స్ఫారం వలన దేవాలయానికి వచ్చే భక్తులకు మరియు ఆలయ పూజారికి చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే బిఎల్ఆర్ గా దృష్టికి తీసుకు వెళ్ళగానే వారు వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి 15 రోజుల్లోగా ఆ ట్రాన్స్ఫారం పని అయిపోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన 20వ వార్డులో ఏ సమస్య వచ్చినా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగానే సత్వరమే స్పందించి మమ్ములను కార్యోన్ముఖులను చేస్తున్నందుకు ఎమ్మెల్యే కి మా వార్డు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుతి వెంకటరెడ్డి, జెర్రిపోతుల నగేష్, భాను, రఘు, శ్రీనివాస్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలి



ఆమనగల్లు, జులై 05,మన సాక్షి: చట్టసభల్లో బలమైన చర్చలు జరగాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆదివాసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కృష్ణ నాయక్ ఆకాంక్షిం చారు. శనివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అబ్దుల్ అలీమ్ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అలీమ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పాతతరం అంతరించిపోయిందనీ మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో యువత రాజకీయాల్లోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ దేవరశెట్టి మహేష్,శేఖర్ గౌడ్, శ్రీను,కుమార్ గౌడ్,సురేష్ నాయక్, అంజాత్,లు ఉన్నారు.

## లోకానికి చాటిన మహా గురువు జగన్నాథుడు..!



శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి: శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్లలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ్ రథయాత్ర కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి , ఇంఛార్జి రవికుమార్ యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ ముఖ్య అతిథిలుగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు జై జగన్నాథ్, హరేకృష్ణ , హరేరామ్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత ద్వారా ప్రజలకు తెలియజేస్తూ సన్మార్గాన్ని చూపిన గురువు జగన్నాథుడని అన్నారు. కృష్ణచైతన్య తత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బృందావనం శ్రీల ప్రభుపాద అడుగుజాడలను అనుసరించి ఇస్కాన్ సంస్థ దేశవ్యాప్తంగా ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రలను నిర్వహిస్తూ భగవంతుడికి సేవచేసే అవకాశాన్ని కల్పిస్తోంది అన్నిఅన్నారు..ప్రజా సేవ అంటే పరమాత్ముడి సేవ అని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ప్రజల కష్టాలు తొలగి అందరూ సుఖశాంతులతో ఉండేలా ఆ జగన్నాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రజా ప్రతినిధులు , భక్తులు, మహిళలు, చిన్నారులు, స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### – స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్




నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి :
నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపుకలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవలే నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి అదనపు కలెక్టర్ కు తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సి సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు. అనంతరం వీసీ హాల్ లో డీ ఎల్ ఎస్ ఏ సమావేశం నిర్వహించగా అదనపు కలెక్టర్ కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తహసీల్దార్లు పాటించాల్సిన నిబంధనల గురించి తెలిపారు.

## కైదమ్మకుంట చెరువును సుందరశోభితవనంగా తీర్చిదిద్దుతాం..!

### – ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,జులై 05,మన సాక్షి:
కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణతో దశ దిశ మారునని, చెరువును సుజల జలం తో అపురూప దృశ్యకావ్యంగా ఆవిష్కృతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను ఇరిగేషన్ , రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యుజిడి పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మల్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని , పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డైయీ నళిని , ఏఈ పావని, రెవెన్యూ అధికారులు సర్వేయర్ జగదీష్ , జలమండలి మేనేజర్ శ్రీహరి సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



భీంగల్, జూలై 05,మన సాక్షి:ఇటీవల నిజామాబాద్ ఎస్బిఐ కార్యాలయం నుండి భీంగల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.సందీప్ ను భీంగల్ మండల్ బీఆర్ఎస్ పార్టీ కార్మిక శాఖ అధ్యక్షుడు డిష్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంతం నడిపి గంగాధర్ గౌడ్, ఆధ్వర్యంలో శనివారం ఎస్సై కే.సందీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాల స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ మండల అధ్యక్షుడు డిష్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షుడు అంతం నడిపి గంగాధర్ గౌడ్ నాయకులతో ఎస్సైకే.సందీప్ మాట్లాడుతూ. మీ గ్రామం పాటు చుట్టుపక్కల గ్రామాలలో చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా మీ వంతు సహకారాన్ని పోలీసుల కు అందించాలని ఎస్సై నాయకులకు కోరడం జరిగింది. ఎస్సైని సన్మానించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు విల్సన్,రవి, గణేష్ తదితరులు ఉన్నారు.

## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




నాచారం,జులై 05,మన సాక్షి:
కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 2025 జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపులో భాగంగా నాచారం చౌరస్తాలో నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి నాచారం ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి పి.గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గంపై విరుచుకుపడుతోంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమ, ఏఐటీయుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శంకర్ రావు,బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మారయ్య,మేడ్చల్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, ఐఎన్ టియు సి దస్తగిరి, మల్లారెడ్డి, శాంతం రమేష్, టియూ సిఐ సూర్యం,ప్రవీణ, సతీష్, మధు,బివి సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, నరేష్, బాలరాజ్, రమేష్, కవిత, లక్ష్మి, భాస్కర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె పోస్టర్ విడుదల



తొర్రూరు, జూలై 05, మన సాక్షి : దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన నూతన లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసీఐ) ఏరియా అధ్యక్షుడు శ్రీరామ్ పుల్లయ్య అన్నారు. జూలై 9న జరగబోయే దేశవ్యాప్త కార్మిక సమ్మె పోస్టర్లు శనివారం తొర్రూరు టీచర్స్ కాలనీలో విడుదల చేశారు. ఈ సందర్భంగా టియుసీఐ ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్వపల్లి వెంకన్న మాట్లాడుతూ,జీవించే హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచే ప్రయత్నం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, వెంకన్న, బాలకృష్ణ, రాములు, మహేష్, బాలు, బాలాజీ, వెంకన్న, సురేందర్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



నారాయణపేట టౌన్, జూలై 05, మన సాక్షి:ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను ఆసరా చేసుకొని మొహరం పండుగ సందర్భంగా కొన్నీ మసీదుల దగ్గర షర్నాకోల తీసుకొని మహిళలపై హింసకు పాల్పడడం, వారిని చితక బాదడం తప్పించుకోని పోయే ప్రయత్నం చేసిన పట్టుకొని విపరీతంగా కొట్టడం సంఘటనలు నారా యణపేట జిల్లాలో జరుగుతున్నాయని, మహిళాలను హింసిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళాలపై హింసను ఆపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల మద్దూరు మండల కేంద్రంలోని ఓ మసీదు దగ్గర అలై గుంత దగ్గర మహిళను విపరీతంగా కొట్టడం ఆమె దెబ్బలకు తాళలేక తప్పించుకోవడానికి ప్రయత్నం చేసిన వదలకుండా మహిలను కొట్టే వీడియో సామాజిక మాధ్యమంలో చెక్కరులు కొడుతున్న వీడియో చూస్తుంటే ఎంతో బాధ అనిపిస్తుంది అన్నారు. జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పద్ధతి మార్చుకోకపోతే ప్రతిఫలం తప్పద్దు



చర్ల,జులై 05,మన సాక్షి:
చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల మీద బహుజన సమాజ్ పార్టీ చర్ల నాయకత్వం కొంతకాలంగా లేవనెత్తుతున్న విషయం విధితమే అన్నారు. అనంతరం చర్ల మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మండల తహశీల్దార్ హెచ్చరిక బోర్డు పెట్టడంతో చర్ల సీపీఎం పార్టీ భౌతిక దాడులకు పాల్పడటం గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు కొండా చరణ్, సామల ప్రవీణ్,చెన్నం మోహన్, గోగికర్ రామ లక్ష్మణ్, గుర్రాల విజయ్, పంబి కుమారి, సుశీల, లక్ష్మి ,త్రిమూర్తులు, కొండ కౌశిక్, ములకల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభావంగా జగన్నాథ్ రథ యాత్ర



భీంగల్, జులై 05,మన సాక్షి: భీంగల్ పట్టణంలో శనివారం రోజున నిజామాబాద్ ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో జగన్నాథ్ రథయాత్ర అంగరంగ వైభావంగా నిర్వహిం చారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథన్ని ప్రత్యేకంగా పూలతో, ఆకులతో అలంకరించి ప్రభు శ్రీకృష్ణ విగ్రహాలను రథం లో తాత్కాలిక ప్రతిష్టించారు. అనంతరం హరే రామ హరే రామ:హరే కృష్ణ నామన్ని జపిస్తూ భక్తులు రథం వెంట నడిచారు. హరే కృష్ణ నామ స్మరణతోపట్టణ పురావిధులన్నీ మారుమ్రోగాయి. ముఖ్యా%శీ%గా మహిళ భక్తుల నాట్యం అందరిని అలరించింది. సాయంత్రము 4 గంటలకు ప్రారంభమైన ఈ రథయాత్ర బడా భీంగల్ చౌరస్తా హనుమాన్ మందిరం నుండి ప్రారంభమై బస్ స్టాండ్ నుండి అంగడి బజార్, నందిగల్లీ, మీదుగా ముచ్కూర్ చౌరస్తా నుండి జెబియన్ గార్డెన్ వద్ద రథయాత్ర ముగిసింది. అనంతరజె బి యన్ గార్డెన్ లో. ,ప్రముఖుల ప్రవచనాలు, కీర్తనలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సిద్దబాలరాం ప్రభు, గంగసాగర్ ప్రభు, మారుతీ ప్రభు, పరమేశ చైతన్య దాస్ ప్రభు, ఘన శ్యాం ప్రభు, సంఖపని ప్రభు, సచిన్ ప్రభు, సనాతన ప్రభు, శివకుమార్ ప్రభు, లష్మినారాయణ ప్రభు, శ్రీనివాస్ ప్రభు బీజేపీ అధ్యక్షులు అరె రవీందర్, యోగేశ్వరనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అనంత్రావు, మహేష్, తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు..

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com